మ్రాసుసీగు తెప్పకూ జనము ముద్దుగానే ఉంటాయి. కాని ఆరోజున మాంటుపోడ్డులోని ఒక మేడెక్కింద చాలా పెద్దసంపు జేరింది. సంగతేమిటి అంటే, 'ఆ మేడ అయిదో అంతస్తులోంచి ఒక మనిషి క్రిందికి పడ్డాడు' అన్నారు. వెంటనే జనం పోగయారు. 'ఎందుకు పడ్డాడు?' అంటారు కొందరు. 'ఒళ్లు తిరిగి పడ్డాడా, పడాలనే పడ్డాడా?' అంటారు కొందరు. 'బ్రతికి ఉన్నాడా, ప్రాణం పోయిందా?' అని మరొక ప్రశ్న. 'బ్రతికిఉన్నా, ప్రాణం పోయినట్లే' అని జవాబు. కాని 'ఎందుకు పడ్డాడు?' అన్న ప్రశ్నకు ఎవరూ జవాబు చెప్పరు.

* * *

ఆ మేడమీది అంతస్తుమీద 'రామ్' తల్లిదండ్రులతో కాపురమున్నాడు. తండ్రికి 80 రూపాయల జీతము. 'రామ్'కి పెళ్లి కావలసిన ముగ్గురు చెల్లెళ్లు, స్కూళ్లలో చదువుచున్న నల్గురు తమ్ములున్నారు. ఆ మేడమీద రు 20 లకు, మూడు గదులద్దెకు తీసుకున్నారు. ఈ కుటుంబమంతా ముసలి రామనారాయణుని మీద ఆధారపడి ఉన్నది.

'రామ్' ఆనర్సులో ప్రథముడుగా పరీక్ష కాగానే, తల్లి చెల్లెళ్లు సంతోషంతో నాట్యం చేశారు. కాని రామనారాయణుడన్నాడు, 'ఈపరీక్ష ప్రాసనట మేమి గొప్పకాదు...రామ్ ప్యాసయినని ఎవరు చెప్పగలరు? కాని, కాని..." అన్నాడు ఆలోచనాపూర్వకంగా.

ఆరేడు లయోలాకాలేజీలో వచ్చిన లెక్చరరు కాళీ 'రామ్'కి యిస్తామన్నారు. ఈ సంగతి యింట్లో తెలిసినప్పుడు కుటుంబము రెండు పార్టీలుగా ఏర్పడింది. 'రామనారాయణు డొక పార్టీ, మిగిలినవారంతా ఒకపార్టీ. తండ్రి అంటాడు, 'రామ్' ఇంకా కుర్రవాడు, పోటీ పరీక్షలకి వెళ్లితే, అదృష్టం బాగుంటే I. C. S. అయినా అవుతాడు,'- అని.

తల్లి, చెల్లెళ్లు, తమ్ములు అంటారు, 'ఏమో, ఎప్పుడో అయిదేళ్లనాటి సంగతి, ఇప్పుడు రు 200 జీతము కదా, చేతికి వచ్చిన ఉద్యోగము పోగొట్టుకోట మేమంత తెలివైన పని?'—అని

వీళ్లు యిట్లా వాదించుకుంటూంటే 'రామ్' స్నేహితుడు 'సారథి' వచ్చాడు. ఆత డన్నాడు, 'నేను ఈసంవత్సరము చదివి, వచ్చే పోటీపరీక్షకి కట్తాను. నాకంటె ఎన్నో మార్కులు వచ్చిన 'రామ్'కాళీ లెక్చరర్ చేస్తూ కూర్చుండుట ఏమిటి? నే నెన్నటికీ పాసవ్వగోను—అని.

పరీక్షా ఫలితము

[కథ]

శ్రీ మలపాక వేంకటాచలపతి

సారథితండ్రికి 'పెన్షనేరియటు'లో పెద్ద ఉద్యోగము—ఒక్కడే కొడుకు.

* * *

తల్లి తన కుమారునిలో కలెక్టరు చిహ్నములు మాన నారంభించింది. అతడు కష్టపడి చదువుచున్నాడని ప్రత్యేకపు టిఫిన్ చేసి పెట్టేది. ఇంట్లోఉన్న ఒక్క నవారు మంచ మతనికిచ్చి అందరు నేలమీద పండుకునేవారు.

పరీక్షలకాలము దగ్గరకు వచ్చిన కొలది చదువు తీవ్రముగా, ఏకదీక్షగా సాగించాడు బుద్ధిమంతుడైన 'రామ్'. శరీరము చిక్కనారంభించింది. మంచము నాలుగు మూలలు తప్ప వేరు ప్రపంచము లేకుండా చదివి, పరీక్షలకి ఢిల్లి వెళ్లి వచ్చాడు.

పరీక్షాఫలితాలకై ఎదురుచూస్తున్నారు.

* * *

ఆరోజు-ఉదయము 'రామ్'కి మెలకువ వచ్చి కళ్లు విప్పి చూచేసరికి ఎదురుగా తల్లి గృహదేవత అయిన శ్రీరామచంద్రమూర్తికి నమస్కరిస్తూ ఉంది. తండ్రి ప్రక్కనే 'సుందరకాండ' పఠిస్తున్నాడు. రామ్ మంచానికి దగ్గరనే ముగ్గురు చెల్లెళ్లు యింకా నిద్రనుంచి లేవలేదు, పాము మెలికలు చుట్టుకున్నట్లు ఒకళ్లమీద ఒకళ్లు కాళ్లు చేతులు వేసుకుని పండుకుని ఉన్నారు. ఇంకొక ప్రక్కని తమ్ములిద్దరు నిశ్శబ్దంగా చదువుతున్నారు.

మేకువ వచ్చినా, రామ్ మళ్లా కళ్లు మూసుకుని ఆలోచనలో పడ్డాడు.

తరమీద, తన పరీక్షాఫలితంమీద ఎంత మంది ఆధారపడి ఉన్నారు! తండ్రి తీసుకువచ్చే రు. 80 లు కుర్రవాళ్ల తిండికి పోగా బియ్యాలుకొనడానికిమాత్రం చాలు. మిగిలిన సామగ్రికి అప్పుచేయవలసినదే. సంవత్సరానికి వచ్చే పంట అమ్మి అప్పుతీర్చడం, మళ్లా అప్పుప్రారంభించడం. అట్లాగంటే బాలం అమ్మితే నేగాని తాను పరీక్షలకి వెళ్లడానికి వీలైందికాదు తండ్రి ముసలివాడవుతున్నాడు. ఒకవేళ తాను పరీక్షలో తీసుకోబడకపోతే...? అయినా, అట్లా ఎందుకు జరగాలి? జవాబులు బాగానే వ్రాశాడా

"ఏగా, రామ్, ఏమి చేసుకోవుంటావ్? పార్టీలో ఏమి... అంతా నన్ను కంగ్రాచ్యులేట్ చేస్తే ఏమని సమాధానం చెప్పాలో కొంచెము, అరుగో, ఆ, నా టెబుల్ హెడ్ మీద వ్రాసిపెట్టుకుని, నా పద్దుకోబ మింకా కాలేదు....మరి పేపరింకా రాలేదే...అయినా, నీకిష్టు తెలుసు కోనక్కర్లేదులే, తెప్పకుండా వస్తావుగాని" ఈ సోరణిలో జవాబు చెరుకు మాడకుండా మహా ఉత్సాహంగా ఉన్నాడతడు.

ఇంతలోకి ఒక విద్యార్థి స్నేహితుడు వచ్చాడు. అత డాయేడే ఆనర్సు ప్యాసయి, I. C. S. పరీక్షల విషయమై తెలుసుకోవాలని సారథిదగ్గరకు వచ్చాడు.

'అబ్బే, పరీక్ష ఏమంత కష్టంగా ఉండలేదోయ్. నీకు లిటరేచర్ బాగా యిష్టమే నా? అయితే థామస్ హార్డీ గాల్ సవర్దీ, తప్పకుండా పూర్తిగా చదువు.... మరి పి ఒకటి.... వైవాలోనీలో దబాయించాలోయ్. టిప్‌టాప్‌గా డ్రెస్ వేసుకో. కలెక్టర్ననుకుని సమాధానం చెప్పు. నేనేం జేశానో తెలుసా ..." ఈ విధంగా తన డాబు దర్పము చెప్పుచున్నాడు.

ఇంతలోకి పేపరు వచ్చింది. వణుకుతున్న చేతులతో 'రామ్' పేపరువిప్పాడు. విప్పుతూనే తెల్లబోయాడు. వెంటనే యింటికి వెళ్లిపోయాడు.

* * *

"ఎందుకు పడ్డాడో, ఎట్లా పడ్డాడో ముందు ఆనుపత్రికి తీసుకువెళ్లండి." అని ఒకాయన సలహా.

ఆస్పత్రికి శిథిలమైన ఎముకలపోగును జేర్చారు. ఆకేబులో రక్తసిక్తమైన కాగితి మొకటి ఉన్నది.

(ఒక ఉర్దూ కథ కనుకరణము.)

రాజప్రతినిధి ప్రసంగవిమర్శ

బొంబాయి, ఫిబ్రవరి 23:—

బాగ్దు వేవలుగారు ఇట్టి అభిప్రాయము నింతకుముందే ప్రకటించి యుండినంగున ఇప్పుడు లోతుగా నలిసరచింది ఏమీలేదు. అది రాజకీయాభివృద్ధిపై కొలుదుర్వుట మే. బ్రిటిష్‌గవర్నమెంటు దౌర్బల్యంగావుంటుందనుకొన్నారుగాని నట్టిదే అభివృద్ధిచేయకపోగా రాజకీయంగా నిరాశ్రయులుగా వుండిలాను చేశారని కెయిస్ ముస్లిం గారన్నారు, ఒకప్రెసిడెంటు మెంటులో.

క్రిప్పుగారి వాగ్దానమును మరల పేర్కొంటూవుంటారు, కాని అది నెరవేరడానికైనా ప్రతిబంధకంగానూ, అసాధ్యంగానూ గావింపబడుతూవుంది, బ్రిటిష్‌కొరతనంవారివల్ల కాంగ్రెసువాళ్లనందరినీ నిర్బంధంలోవుంచి.

కాబట్టి రాజప్రతినిధి సంభాషణం మనలముందు కేవలం కొనసాగేయేకాదు.

వేవెలుగారు కాంగ్రెసు లీడర్లను వదలడానికి గావించినమరతులు ఎంతో అవసూచకరంగా ఎంతోక్లిష్టంగావున్నాయంటే కాంగ్రెసువారుగాని దేశీయులుగాని వాటినస్వీకరింపతగినవిగా లేవు, పైగా అమలుపరచడానికే తగినవి కావు. కాని భౌగోళిక పరిస్థితిబట్టి వారు ఇండియా విషయంలో చెప్పేవాటి మాత్రం అంగీకారయోగ్యమైవుంది ఇప్పటి పరిస్థితుల్లో, కాని ఇది ఈ రెండు వాదాల వారినీ - హిందూముస్లిమ్సు - పాకిస్తాను వాదాలు - కలుపుటకు సాధనమైనదిగా నుండనంగున మాంచి నేర్పుతో గాంచినట్లే కనుబడుతుంది.

కాని బ్రిటిష్ కొరతనంవారు మాకేమీ త్రవ్వి తలకత్తెరవని నమ్మకం పెట్టుకొనివున్న దేశీయులకు నిజమైన విశ్రాంతిని కలుగచేశారు, ఈ సంభాషణం. మరియు ఇండియనులు నాకి కోడాపు భేదము కల్గించుకోకుండా పరస్పర విశ్వాసంతోనూ దార్ఢ్యంతోనూ వొరతనం వారిని ఎదుర్కొనవలసిన అవసరమును తెల్పిచెట్టింది ఈ భాషణం.

ముస్లిం నాయకుల ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 21:—

అయినప్పటికి పాకిస్తాను భూములు తక్కిన సమస్త హిందూస్తానంతో కలిసి వుండడానికీ, వాటంతట అవి స్వతంత్రరాష్ట్రాలుగా వుండటానికి మాత్రం మనం సమ్మతించవచ్చునని దానికి అనుకూలంగా వుంది సైప్రాయిగారి సంభాషణ మని హైదరాబాదులో ఆల్ ఇండియా ముస్లిం లీగునిమిత్తం వచ్చిన మెడ్రాసు లెజిస్లేటివ్ మెంబరు అబ్దుల్ రవూఫ్‌గారు పలంచారు.

మరియు వారు వక్కాణించిన దేమన:—

"రాజప్రతినిధి సంభాషణ అశాంతిని కలిగించేదే కాని అది నిమ్మపటంగావుంది. దాని విషయంలో బాగా ఆలోచించవలసినదే వుంది మన రాజకీయనేతృత్వలక్షణం కాని దానివిషయంలో కొరాలు మరియాలు నూరడంలో కాదు.

మనయొక్క అభ్యర్థనను సమర్థించడానికి తగినంత సహాయం ఇవ్వకలేనప్పుడూ, బ్రిటిష్‌వారి మనస్సు అందులకు వ్యతిరేకంగా వున్నప్పుడూ దాని విషయంలో పట్టు పట్టి సంగు వల్ల మనం నిరాశాలంలో పడిపోవడమేగాని మనకు గలిగే మేలు ఏమీ లేదు.

పాకిస్తానును తక్కిన ఇండియాతో కలపడమనేది కొత్తివాదంకాదు. డా. సయ్యదు అబ్దులుగారు చాలా ఏండ్లనుంచి చెబుతూనే వున్నారు పాకిస్తానును నిర్మించి ఇండియాతో కలిపేంతవరకూ, తోడ్పడే ప్రత్యేక స్వాతంత్ర్యము కలిగి వుండాలనీ ప్రస్తుత పరిస్థితులకు మనం అనకూలంగమైనంతకి సమాధానపడాలనీ ముస్లింలలో ఇది బాగా జేగురుకొంటున్నట్లు కనపడుతుంది. యావత్తు ఇండియాలో కాబట్టి అర్థంలేని అభిప్రాయాలు మీదా, ప్రతిష్టమీదా మనస్సుపెట్టుకొని ప్రస్తుతపు పరిస్థితులను విజయపూర్వకంగా నెరవేర్చుకోకుండా వుండడంలో లేదు మన నీతి పైపుణ్యాయా.

పూనా, ఫిబ్రవరి 22:—

వైస్రాయి సూచించిన ప్రకారం కాంగ్రెసు ప్రభుత్వానికి సున్నంగా పాల్గొనిన రాదని శ్రీ కె. యస్. నరిమాన్‌గారు చేసు ప్రకటించిరి. "1942 ఆగస్టు తీర్మానంపై ఆధారపడి ఉద్యమాన్ని ఆరంభించడం కూడదని చెప్పినవారిలో నేనూ ఒకడను. ఐనప్పటికీ ఇప్పట్లా లాంసుబాటు కూడదు" అని వారు తెలియజేసిరి.

కర్తవ్యమును గురించి నరిమాన్ గారిట్లు సుడిరిరి:—

"కాంగ్రెసు లాంసుబాటు కాని ప్రస్తుతం భంగకరం కావడంమాట అలావుంచండి, కాంగ్రెసుపట్ల ప్రజలయందు ప్రత్యేకమైన వికారం కలుగుతుంది, ప్రభుత్వంగా కాంగ్రెసు రూపుమాసిపోతుంది.

"ఇప్పటి పరిస్థితి ఇలాగే వుండిపోయినప్పటికీ కాంగ్రెసు ప్రభుత్వము భంగంకారాదు. అభిప్రాయాల్లో తిరిగి బలవత్తరమైన ప్రజాసంఘంగా పనిచేయగలదు.

"లండనులోనుండి ఇండియా పాలనీ కంట్రోల్ చేయుచున్నట్లుగా వైస్రాయి మనకు ఎవరైనా ఒకరే. తిన్నగా పోయి వేవెల్ వచ్చినంతమాత్రాన పరిస్థితిలో మార్పు వెంటనే మనం ఆశించబనిలేదు. వారి ముఖతః లండనే పల్కుతుంది."

మచ్చుముక్కలనైనా ప్రకటించగూడదా?

కానివాటిని సామెతలని చెలామణీ చేస్తారా?

శ్రీ జయంతి కుమారస్వామి

శ్రీ చిలకూరి నారాయణరావుపంతులు గారు 13-2-44 వ తేదీ ఆంధ్రపత్రికలో వ్రాసిన శంకలు-సమాధానాలు మూడే పరికి చాలా ఆశ్చర్యంకలిగింది. వారు అసలు విషయాన్ని అలా అల్లా వుంచి తితిక్షాసంగతులతో ఆగగిడగోం అన్నారు. ఆసలుసంగతిదగ్గిరకు వొచ్చేసరికి ఏవోమాయమాటలు వ్రాసినారు, సమర్థులు.

అసలుసంగతి ఇది: లక్షసామెతలను చేరుస్తానని వారి వజ్రసంకల్పము. భాషామహాంబుధిలో లక్షసామెత లేమిటి? పరిలక్షలుండవచ్చును అంటారు వారు. పైగా తమ శ్రద్ధ యాభై వేలు ఉన్నాయని అంటారు.

'భారతి' శంకించింది. లక్ష అనే నియమానికి లోగిలే గ్రంథం సుష్ఠుగా చేసకోదేమో అని. నిజమే Carr మొదలయిన హేమాహేమీలుకూడా తెలుగుసామెతలను సంగ్రహించినప్పుడు యిలాంటి లక్ష నియమాలను పెట్టుకున్నట్టుగా కనబడదు. యిలాంటి విషయాలు ఎంతవరకు సక్రమసిద్ధి కలిగిఉంటాయో లేదో అనుమానము. మరి అసలువిషయంగూడా 'లక్ష' అంటే, మీకెందుకీ చిరాకు? అని మమ్మల్ని ఎదురుప్రశ్నచేయవచ్చును ఎవరైనా. 'మాకు లక్ష అంటే గిట్టకపోడం ఏమీలేదు. ఉన్న ఆనుమానం ఇది: సూక్ష్మప్రాయంగా భారతి చెప్పినదాన్నే తిరిగి వివరించటం. తెలుగుసామెతల్ని మాత్రమే సేకరిద్దామని కూడాంటే, లక్ష అనే సంఖ్యానియమయిప్రస్తేరాగదు. ఎన్నిసామెతలను సేకరించగలమో అంతా సాధ్యమైనంతవరకు సేకరించడమున్నూ, పరిష్కరించి ప్రకటించడమున్నూ. అలా కాక్కాక-సంఖ్యానియమం ఏర్పడే పరికి, సంఖ్యాకోసం, కాని చెన్నై ఇంగులో దూరుతాయో అని అనుమానం వచ్చింది. శ్రీనారాయణరావుగారు ఇప్పటికి యిరవయేల సామెతలను సంగ్రహించినా మంటున్నారు గదా! మచ్చుముక్కలైనా కాకిని ప్రచురిస్తే బాగుండేదికాదా? నిఖారసయిన సామెతలను పరిశీలన ప్రచురించినా సూబాగే అనుకుంటూంటే-శ్రీనారాయణలక్షే నిఖారసుఅయిన సామెతలను ప్రచురించారో అడిగారూ ఎరిగి గంతెయ్యవచ్చు. దానికి శమఖిషలెందుకు? బ్రహ్మాండం పట్టడమే యిక! కాని, పరిధ్రోణి యాస్తే ఏద్యపాఠాలలో ఏసంస్కృతిలోకొస్తుంది తెల్పి-నిత్యవ్యవహారంలో తెలుగులు వాడుతున్నారు గనక యింగులో దీనికి ప్రతేశాన్తి అనేట్టుంది యూస్తే 'నంకో రాజా ధనిష్యతి' అనేది ఓ వాడికి. కాని యిది సామెతా? కాదు. తెలుగదా? కాదు. కాని, వాడుతారు. ఈనాడు మనం సత్యేశ్వరకోర్టాల్లో ఎన్ని వెగ్గిఘసామెతల్ని వాడకోటం లేదు? ఎట్లా గని వాటికి మరి తెలుగుసామెతల సంగ్రహంలో చేర్చుకుంటామా? సంస్కృతే వ్యాకరణ్ని, మన ప్రబంధాలు, నాటకాలు, కావ్యాలు, కతికావ్యాలు మొదలయినవాటిలోనుంచీ చక్కని తునకలను ఏరి సామెతలసంగ్రహములో ప్రవేశపెడితే-ఏంపబలు ఉంటుంది? అని. మొన్న మొదలయినవారి పద్యాలను 'కుప్పళ్లోనే ఏరితే చాలా యిలాంటివుదకలు తేలుతవి. కాని, పద్యపాదాలు, అర్థాంతరన్యాసాదులు మొదలయినవాటిని తెచ్చి సామెతలకింద చెలామణీచేయడము (చేస్తేనేమాట) తగని పని అనిమాత్రం శ్రీ నారాయణరావు పంతులుగారికి తిరిగి విన్నవిస్తున్నాను.

శ్రీయంగులు చిలకూరి నారాయణరావు పంతులుగారు తమ "శంకలు—సమాధానాలు" అనే వ్యాసములో యిలా అన్నారు—"...అట్టి సంఖ్యాబాహుళ్యములో "నిఖారసు"అయిన సామెతలు మాత్రము చేరవేమో అని మరి ఒకశంక. అట్టిశంకగలవారి కొక్కటే సమాధానము,"నిఖారసు" అంటే అచ్చ తెనుగుపలుకుబడి, అచ్చ తెనుగువారినోళ్లనుండి నిత్యమూ ప్రస్తావవశమున వచ్చి తాత్కాలికప్రయోజనములు నిర్వర్తించుకొన్న, సత్యగర్భితమైన, అనుభవసారములను తెలియజేసే, లేక ఉపదేశముచేసే ఒక ఉపమానాద్యలంకారరహితమైన చిక్కని వాక్యము అని ఒకకొండముదురు నిర్వచనము చేర్చాలు చేసుకొన్నాను" అని అంటున్నారు.

ఈ నిర్వచనం ప్రకారంగా ఏనే లక్ష ఏమిటి? చాలా చేరతవి గాని, తెలుగువే కాదు, ఏవైనా-రే-యి గీ మ, ఉర్దూ, సంస్కృతం సామెతలన్నీ తెల్పి చెలామణీ చేయవచ్చు, ఆ నిర్వచనం ప్రకారం.

వారు యీనిర్వచనంతో అనతిలాదాన్ని ఈస్తునియలు చేద్దా మనుకోనవచ్చును. గాని, పాపం, వారికే—"కాని, ఈనిర్వచనము చాలదు" అని అనిపించింది.

మొదలయినవాటిలోనుంచీ చక్కని తునకలను ఏరి సామెతలసంగ్రహములో ప్రవేశపెడితే-ఏంపబలు ఉంటుంది? అని. మొన్న మొదలయినవారి పద్యాలను 'కుప్పళ్లోనే ఏరితే చాలా యిలాంటివుదకలు తేలుతవి. కాని, పద్యపాదాలు, అర్థాంతరన్యాసాదులు మొదలయినవాటిని తెచ్చి సామెతలకింద చెలామణీచేయడము (చేస్తేనేమాట) తగని పని అనిమాత్రం శ్రీ నారాయణరావు పంతులుగారికి తిరిగి విన్నవిస్తున్నాను.

శ్రీయంగులు చిలకూరి నారాయణరావు పంతులుగారు తమ "శంకలు—సమాధానాలు" అనే వ్యాసములో యిలా అన్నారు—"...అట్టి సంఖ్యాబాహుళ్యములో "నిఖారసు"అయిన సామెతలు మాత్రము చేరవేమో అని మరి ఒకశంక. అట్టిశంకగలవారి కొక్కటే సమాధానము,"నిఖారసు" అంటే అచ్చ తెనుగుపలుకుబడి, అచ్చ తెనుగువారినోళ్లనుండి నిత్యమూ ప్రస్తావవశమున వచ్చి తాత్కాలికప్రయోజనములు నిర్వర్తించుకొన్న, సత్యగర్భితమైన, అనుభవసారములను తెలియజేసే, లేక ఉపదేశముచేసే ఒక ఉపమానాద్యలంకారరహితమైన చిక్కని వాక్యము అని ఒకకొండముదురు నిర్వచనము చేర్చాలు చేసుకొన్నాను" అని అంటున్నారు.

ఈ నిర్వచనం ప్రకారంగా ఏనే లక్ష ఏమిటి? చాలా చేరతవి గాని, తెలుగువే కాదు, ఏవైనా-రే-యి గీ మ, ఉర్దూ, సంస్కృతం సామెతలన్నీ తెల్పి చెలామణీ చేయవచ్చు, ఆ నిర్వచనం ప్రకారం.

వారు యీనిర్వచనంతో అనతిలాదాన్ని ఈస్తునియలు చేద్దా మనుకోనవచ్చును. గాని, పాపం, వారికే—"కాని, ఈనిర్వచనము చాలదు" అని అనిపించింది.

పూర్ణచంద్రోదయము

అత్యద్భుత బలవర్ధక రసాయనము.

క్షయ, శ్వాసకాసలు, శుక్లనష్టము, నరముల బలహీనత, పురాణజ్వరము, శరీరము అరిపోవుట మొదలగునవి హరించి ధాతుపుష్టి బలము తేజస్సు కలిగించును.

60 మాత్రలు రు. 18-8-0 పోస్టేజి రు. 0-12-0

చరకాశ్రమము

92, అగ్రహారం :: గుంటూరు.

మదనకామేశ్వరలేహ్యం

WONDER MADAN KAMESWAR LEHYAM C.A.& CO. PERIDOT

మేహము, నపుంసకత, నిస్తేజత, శుక్లనష్టము, శీఘ్రస్ఖలము హరించి మిక్కిలి వీర్యవృద్ధిని, బలమును, ధాతుపుష్టిని గలిగించును 2 డబ్బాలు కలదు. 20 కుటుంబాల జబ్బు రు. 1/12. వి. పి. రు. 0-9-0. స్థానాలకు ఉచితము.

వి. శ్రీ ఏ అండ్ కంపెనీ,

ఆయుర్వేదమహాజం, పెరిదోట్ (గుంటూరుజిల్లా)

మద్రాసు బ్రాంచి:—7, కీలుమొలిలిరు, జార్జిటౌన్. పోస్టు బాక్సు ఎనుబర్.

రోజులు మారినవి

శ్రీ॥ శ॥ మొదటి శతాబ్దంలో గడియారాలు

TIMES HAVE CHANGED

20 - వ శతాబ్దము

రోమనుల కాలం మొదటను, యింక అంతకంటె పూర్వమును, యినుక గ్లాసులను గంటలు తెలుసుకోటానికి వాడేవారు. ఇవి పిర్లగడియారాలకంటె గంటలను యెక్కువ ఖచితంగా చూపేవి. ఈ యిరవదవ శతాబ్దిలో శాస్త్రీయంగా తయారు చేసిన గడియారం మూర్యావశ్యకమైంది. అది కొట్టిలో వుండాలి. నమ్మకంగా పని చేయాలి. చూడటానికి అందంగావుండాలి. ఈ లక్షణాలన్ని వెస్ట్ ఎండ్ గడియారాలకున్నవి. వెస్ట్ ఎండ్ గడియారాలు అనేక రకాలలో దొరకుతవి. ఉచితంగా పంపబడే కాటాలాగు తెప్పించుకొనుడు.

వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ,

బొంబాయి అండ్ కలకత్తా.

వీటి - పెద్ద తరహా 11" సైజు

పేటెంట్ యెవర్‌టైట్ స్టీల్	....	రు. 150
18-క్యా॥ సాలిడ్ గోల్డు	....	రు. 365

వీటి - సెకండ్ సైజు

పేటెంట్ యెవర్‌టైట్ స్టీల్	....	రు. 175
18-క్యా॥ సాలిడ్ గోల్డు	....	రు. 475

రవాణాలు చేసుండన ప్రకటించినకాలాన్ని నష్టపోయేదు లేకపోవచ్చు. మా స్టాకులో వున్నంతవరకు పంపటానికి అన్నిప్రయత్నాలు చేస్తాము.

WEST END WATCH Co.

Bombay - Calcutta

హెచ్చరిక! హెచ్చరిక!!

TRADE MARK

ఇంగువలన ఎల్లరకును తెలియపరచుట ఏమనగ, మా యొక్క లోకప్రసిద్ధ "జండు" ఆయుర్వేదఔషధములు అన్నిచోట్లయందును మా ఏజంట్లగల్ల అమ్మబడుచున్నవి. ఈ ప్రకారము "జండు" ఔషధములు అమ్మబడుట కోర్వలేక, కొందరు యితరమంగువలను, మా "జండు" ఔషధములు అని జనులను మోసపుచ్చుచు, అమ్ముచున్నారు. అట్లు మోసపోకుండ, ప్రతిఔషధము పాకేటైనను, బుడ్డైనను పైన కన బడచిన "ధన్వంతరి"మార్కు" ముద్రను, యుంగుబ చూచిన ఎంతిమాత్రము మోసముయుండెడిదు. "జండూ ఆయుర్వేదఔషధములు" అన్నిచోట్లయందును మా రిజిస్టర్డు ఏజంట్లయొద్ది మాత్రమే దొరకును.

జండు ఫార్మసూటికల్ వర్కస్.

ముఖ్యమైన ఏజంట్లు: దామోదర్ & కంపెనీ, 110, సెలియుప్పనాయకన్ వీధి, మద్రాసు.

భారతదేశం జనాభా

శ్రీ పోతుకూచి వాచస్పతిశాస్త్రి

1938 సం॥లో సర్ జాన్ మెగాగారి విచారణలో హిందూదేశంలో వధూవరుల మొదటి కలయిక స్త్రీకి 14 సం॥నను పురుషునకు 18 సం॥నను జరుగుచున్నది అని చెప్పియున్నారు గ్రేటుబ్రిటనులో వధూవరుల ప్రథమకలయిక స్త్రీకి 26 వ సం॥ నను, పురుషునకు 27 సం॥ నను జరుగుచున్నది. మనదేశమునకును, పాశ్చాత్యదేశములకును వ్యత్యాసము ఎక్కువగా కన్పిస్తున్నది. పాశ్చాత్యదేశాల్లో ఎవరున్నూ 15 సం॥ లోపలనున్న పురుషునిగాని, స్త్రీనిగాని వివాహంచేసికోవటం అలవాటు కానిపించదు. ఈవిధంగా వివాహాలు మనదేశంలో జరగటంవల్ల మనకు, పాశ్చాత్యదేశాలకు వ్యత్యాసాలు చాలా కనిపిస్తున్నాయి.

ఇంగ్లండులో ఒకశిశువుయొక్క సరాసరి బరువు 7 పౌండ్లు హిందూదేశంలో శిశువు సరాసరి బరువు 6 పౌండ్లు మాత్రమే.

15 సం॥లో వివాహాలు జరపటంవల్ల శిశు భారణశక్తి తగ్గిపోతుంది.

ఈవివాహాలవల్ల మాతృమరణములు శిశుమరణములు ఎక్కువ కావటానికి సావకాశముంది.

ఎక్కువగా బాలవితంతువులు సృష్టికాగలరు.

వీన్నిబట్టి చూస్తే బాల్యవివాహాలవల్ల చాలా అనిష్టములు జేశానికి సంభవిస్తున్నవని స్పష్టపడుతున్నది.

3

మనదేశంలో 171 మిలియన్ల స్త్రీలున్నారు. వీరిలో 26 మిలియన్ల మంది వితంతువులు. అంటే నూటికి 15 మంది. పాశ్చాత్యదేశాల్లో నూటికి 9 మంది మాత్రమే కనబడుతారు. 11 మిలియన్ల స్త్రీలు "గ్రాండ్" 26 మిలియన్ల మందిలో చాలా హిందువులు.

భారతము వదలివేయటమే కారణం. వీరిలో బాలవితంతువులు 8 లక్షలుమంది. 218,000 మంది బాలవితంతువులు. 59000 మహమ్మదీయులు బాలవితంతువులు. హిందువులు, మహమ్మదీయుల వీరినిష్పత్తికి ఈ సందర్భంలో 4½: 1. కాని జనసంఖ్యలో వీరినిష్పత్తి: 1. జనసంఖ్య నిష్పత్తిలో కంటె వితంతువుల నిష్పత్తి పెరిగింది. ఈవిషయం చాలా శోచనీయంగానే హిందువుల స్థితి.

ఉత్తరహిందూస్థానములోని కతికువారలో వివాహాలు సాధారణంగా 15 సం॥ లోపుగానే జరుగుతూవుంటవి. అక్కడ ప్రతి 1000 మంది 15 సం॥ వయస్సుగల స్త్రీలు. 581 మంది వితంతువులు. వీరిలో చాలమందికి మరల వివాహము చేసికొనుటయనే పద్ధతి లేదనేలేదు. వీరిలో నూటికి 10 మంది 5 సం॥ లోపలగల ఆడశిశువులు. ఉత్పత్తిచేయగల కౌశలము నందున్న స్త్రీలు హిందువులలో 10,850,355 మంది గలరు. మహమ్మదీయులలో 2,560,624 మాత్రమే. 1921 'సెన్సస్' ప్రకారము ఇంగ్లండులో నూటికి 4 మంది మాత్రమే వితంతువులుగలరు.

పైమూరునందలి 'సెన్సస్ రిపోర్టు' ప్రకారము ఈక్రిందివిధమైన విచారణ తేలుస్తుంది.

ఒక స్త్రీ పునర్వివాహము చేసికొనవలసినయెడల అది బలహీనతాచిహ్నమగును, వివాహసౌఖ్యములకు ఇష్టతగను చూడబడుచుండెడిది. కాని ఒక పురుషుడు వయస్సు మీరిన పిదప తిరిగి వివాహ మాడవలదనినచో సంఘము దానిని బహిష్కరించ లేకపోగా దోహదమిస్తున్నది. పురుషునివలె ఒక బాల వితంతువుపరిస్థితియూ అలాంటిదే యని ఈ హిందువులయు.

మహమ్మదీయుల విషయమునందునను, మతపరిపాలనలేమియూ లేకపోయినను వితంతు పునర్వివాహమందు హిందువులతో ఏకీభవిస్తారు. వీరిలో చాలమంది కర్షియన్‌కనిపలహాను గట్టిగా అవలంబిస్తారు.

"జాసె బీవ మఖూన్ ఎ గార్ కె చలూన్ ఆస్టు" అంటే "ఎంత సుందరంగా ఉన్నప్పటికి వితంతువును వివాహమాడకండు"

వితంతు వివాహనిషేధాన్ని అసంఖ్యాకమైన జనసంఖ్య ఒకవిధంగా ఆపకట్టే విధానం అని కొంతమంది వాదిస్తారు. అపకట్టే సాధనాలు ఉండాలిసిందే. కాని అవి యుక్తియుతమైనవి గాను న్యాయవిరుద్ధము గాకుండ యుండవలెను.

బాల్యవివాహాలు మహమ్మదీయులలో చాల అరుదు. బర్మాలో స్త్రీలు పరుషేడు ఏళ్ల పరుషనిష్పత్తివత్సరములకు వివాహం చేసుకుంటారు. పురుషులు ఇంకా రెండు సంవత్సరాలు ఆగుతారు.

బ్రహ్మదేశంలో 'సెన్సస్ సూపరింటెండెంటు' విచారణల ప్రకారం; 'వివాహాలు స్త్రీలలో 15 సం॥ నుంచీన్నీ పురుషుల్లో 20 సం॥ నుంచీన్నీ జరుగుతూ వుంటవి. వితంతువివాహాలను నిషేధించేయటమే దని' తెలుస్తుంది.

యుద్ధ రంగంలో

ప్రపంచపు వీరాగ్రగణ్యులకు తక్కగా క్షౌరము చేయుటకు బంగీలలోను, జేబులలోను, సంచులలోను, "హోల్స్టర్"లలోను, గిలెట్ రేజర్లు సిద్ధంగా వున్నవి. వాటి యజమానులకు వలెనె గిలెట్ బ్లేడులు, బలంగాను, చలాకీగాను వుండి చాలా కాలం, గౌరవ మర్యాదలతో సేవచేయును.

Gillette

గిలెట్ ఉక్కును ఆదాచేస్తుంది.

G. 4